సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 63 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | ఆదివారం | 22.06.2025




## ఖిలాషాపూర్ ఎంపీపీఎస్‌లో
# అడ్మిషన్స్ క్లోజ్..!


- అన్ని తరగతుల్లో నిండిపోయిన విద్యార్థులు
- పాఠశాల ముందు బోర్డు పెట్టిన హెచ్ఎం
- పిల్లలు వస్తున్నా తీసుకునే పరిస్థితి లేదట..!

2 పేజీ



## అప్పుల బాధతో
# రైతు ఆత్మహత్య

**జనగామ, మన చౌరాస్తా :** అప్పుల బాధ భరించలేక యువరైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన జనగామ మండలం శామీర్‌పేటలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం షామీర్‌పేటకు చెందిన యాపల భాస్కర్‌కు రెండు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఇద్దరు ఆడపిల్లల వివాహం చేయడంతో అప్పులు పెరిగి పోయాయి. అప్పుల బాధ భరించలేక తన వ్యవసాయ భూమి వద్ద ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.








# జిల్లా కోర్టులో యోగా డే

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ విక్రమ్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ యోగా డేను జిల్లా కోర్టు ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగ మాస్టర్ బి.సోమయ్య పాల్గొని యోగా వలన ఉపయోగాలు, ఆయుష్ ఎలా పెరుగుతుంది, ప్రతి రోజు యోగా చేయటం వలన కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ సుచరిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ శశి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ సందీప, సెకండ్ క్లాస్ మ్యాజిస్ట్రేట్ వెంకట్రాం నరసయ్య, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరిప్రసాద్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ ఎం రవీంద్ర, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వాణిశ్రీ, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, ప్యారా లీగల్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లాలోని సబ్ జైల్లో ఇంటర్నేషనల్ యోగ డేని నిర్వహించారు.







# ఖిలాషాపూర్ ఎంపీపీఎస్‌లో అడ్మిషన్స్ క్లోజ్..!

- అన్ని తరగతుల్లో నిండిపోయిన విద్యార్థులు
- పాఠశాల ముందు బోర్డు పెట్టిన హెచ్ఎం
- పిల్లలు వస్తున్నా తీసుకునే పరిస్థితి లేదట..!

**'మా స్కూల్‌లో అడ్మిషన్లు క్లోజ్..' సాధారణంగా ఇలాంటి బోర్డులు ఏ పేరు మోసిన కార్పొరేట్ స్కూళ్లలోనో చూస్తుంటాం.. కానీ.. ఓ ప్రభుత్వ పాఠశాలలో సీట్లు నిండిపోయి 'అడ్మిషన్లు కోజ్' అనే బోర్డు పెట్టడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది.**

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపురంలో ఒక జెడ్పీహెచ్ఎస్‌తో పాటు రెండు ప్రైమరీ స్కూళ్లు ఉన్నాయి. అందులో ఒకటి పెద్దగుడి సమీపంలోని ఎంపీపీఎస్ (పెద్దమ్మ గుడి బడి). ఇందులో గత సంవత్సరం 44 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ సారి హెచ్ఎం ఆలేటి యాదవ రెడ్డి, టీచర్లు బి.రజిత, జి.రేణుక అడ్మిషన్లపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతో 2025-26 విద్యా సంవత్సరానికి నూతనంగా 126 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారు. గత సంవత్సరం విద్యార్థులతో కలిపి మొత్తం సంఖ్య 170కి చేరుకుంది. ఇంకా కొంత మంది విద్యార్థులు చేరడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ పాఠశాలలో తరగతి గదుల కొరత, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఉద్దేశంతో 21.06.2025 నుంచి పాఠశాలలో అడ్మిషన్లు నిలిపివేస్తున్నట్లు తెలియజేస్తూ పాఠశాల ముందు ఏకంగా బోర్డు పెట్టారు.

## వేధిస్తున్న సమస్యలు..

ప్రస్తుతం సమాజంలో ప్రభుత్వ పాఠశాల అంటే జనానికి ఒక విధమైన చిన్న చూపు ఉంది. కుటుంబ పరిస్థితి ఎలా ఉన్నా.. రోజు వారీ కూలీ అయినా సరే తమ పిల్లలను మాత్రం ప్రైవేటు స్కూళ్లకే పంపేందుకు మొగ్గు చూపుతున్నారు. ఇలాంటి తరుణంలో ఖిలాషాపూర్‌లోని ఎంపీపీఎస్ టీచర్లు ప్రత్యేక శ్రద్ధతో తమ పాఠశాలకు పిల్లలను తీసుకొచ్చి అడ్మిషన్లు ఇప్పించారు. ప్రస్తుతం 170 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి వరకు బోధన జరుగుతోంది. ఇందులో 32 మంది పిల్లలు ప్రీ ప్రైమరీ, 45 మంది 1వ తరగతి విద్యార్థులు ఉన్నారు. ఇక 2 నుంచి 5వ తరగతి వరకు 100 మంది పిల్లులు ఉన్నారు. అయితే వీరికి సరిపోను గదులు ఇక్కడ లేవు. ఆఫీస్ రూంతో కలిపి 5 గదులు మాత్రమే ఉండడంతో వరండాలో 2 క్లాస్‌లను నిర్వహిస్తున్నారు. ఇక ఈ స్కూల్‌కు మొత్తం ఆరుగురు టీచర్లు అవసరం ఉంటడగా ముగ్గురు మాత్రమే ఉన్నారు. మిగతా ముగ్గురిని డిప్యూటేషన్ ఇస్తామని అధికారులు చెప్పినా ప్రస్తుతం ఒక్కరు మాత్ర వస్తున్నారు. అలాగే విద్యార్థుల టాయిలెట్స్, ప్రహరీ వంటి సమస్యలు ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థుల సంఖ్యకు తగినట్టుగా మౌలిక వసతులను కల్పించడంతో పాటు పాఠశాలకు టీచర్లను కేటాయించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.




## ఒలంపిక్ రన్ ను విజయవంతం చేయాలి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశాల మేరకు ఈనెల 23న ఉదయం 6:30 గంటలకు నెహ్రూ పార్క్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ఒలంపిక్ రన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడల అధికారి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఒలంపిక్ రన్ కార్యక్రమంలో యువత క్రీడాకారులు, క్రీడా అసోసియేషన్ సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.



## కలెక్టర్‌కు కృతజ్ఞతలు

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ నియోజకవర్గానికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మంజూరు కృషి చేసిన కలెక్టర్ రిజ్వాన్ బాషాకు నాగరత్న సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బిర్రు ఇస్తారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు స్వీట్ అందజేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక తను అందిపుచ్చుకుని, ఉద్యోగ అవకాశాలను పొందేందుకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందించేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఉపయోగపడుతుందన్నారు.



## పల్లాను పరామర్శించిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి

**జనగామ, మన చౌరాస్తా :** ఇటీవల స్వల్ప ప్రమాదానికి గురై హైదరాబాద్ లోని తన నివాసంలో విశ్రాంతి పొందుతున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డిని శనివారం మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. జగదీశ్వర్ రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్, చింతల వెంకటేశ్వర్ రెడ్డి, నంద్యాల దయాకర్ రెడ్డి ఉన్నారు.



# జయశంకర్‌కు ఘన నివాళి

**జనగామ, మన చౌరాస్తా :** ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి కార్యక్రమాన్ని జనగామ జిల్లా విశ్వకర్మ కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. అనంతరం సంఘ అధ్యక్షులు దీగోజు సాంబచారి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తొలి, మలి దశ ఉద్యమాల్లో జయశంకర్ పాత్ర కీలకమైందన్నారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు దీగోజు నరసింహచారి, సంఘం ఉపాధ్యక్షులు బత్తోజు సిద్ధిరాములు, కోశాధికారి సాతెల్లి రాజమౌళి, ప్రచార కార్యదర్శి చెల్లోజు నవీన్, బండ్ల మల్లేశం, మద్దోజు సిద్దయ్య చారి, మైలారం దామోదర్, వీరస్వామి, పడకంటి శ్రీరాములు, ముమ్మాడి గణేష్, కాసోజు సంతోష్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# చదువుతో పాటు క్రీడలూ అవసరం



## - ములుగు అదనపు కలెక్టర్ మహేందర్ జీ

**ములుగు, మన చౌరాస్తా :** విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు చాలా అవసరమని జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ అన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ నుంచి ఒలంపిక్ రన్ ను ఒలంపిక్ టార్చ్ తో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒలంపిక్ లో ప్రపంచ దేశాలన్నీ ఈ క్రీడల్లో పాల్గొంటారని, ప్రతి క్రీడాకారుని కల ఒలంపిక్ క్రీడల్లో పాల్గొనడం ఆశయమని, ఒలంపిక్ డే సందర్భంగా విద్యార్థులు పాల్గొనడం హర్షణీయమని అన్నారు. చదువుతోపాటు విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, ప్రతి విద్యార్థి ఏదైనా ఒక క్రీడను ఎంచుకొని అందులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి సర్దార్ సింగ్, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, యూత్ స్పోర్ట్స్ క్రీడల శిక్షకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం

**వరంగల్, మన చౌరాస్తా :** యోగతో మానసిక, శారీరక ఆరోగ్యం లభిస్తుందని వరంగల్ లోని పాలిటెక్నిక్ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్ అన్నారు. అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ డాక్టర్.ఎం.యశస్విని ఆధ్వర్యంలో శనివారం బాలికల పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్లో విద్యార్థులకు యోగాసనాలను చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం.రాంప్రసాద్ మాట్లాడుతూ జీవితంలో యోగాను భాగం చేసుకుంటే ఎంతో ప్రయోజనం కలుగుతుందని అతను అన్నారు. వివిధ యోగాసనాలతో కలిగే ఉపయోగాలను యోగా సాధకులకు వైద్యాధికారి డాక్టర్. ఎం.యశస్విని వివరించారు. కార్యక్రమంలో కళాశాల దశరథం విద్యార్థులకు పెన్నులు గిఫ్టుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మ్యాథమెటిక్స్ లెక్చరర్ సరళ కుమారి, ఫార్మసీ లెక్చరర్ శోభారాణి, స్టూడెంట్ అడ్వైజర్ వెంకటేశ్వర్లు, లైబ్రేరియన్ డి. సురేందర్, యూఎఫ్‌డబ్ల్యూసీ ఎంజీఎం హాస్పిటల్ సూపర్‌వైజర్ నర్మద, ఏఎన్ఎం లక్ష్మి బాయి, ఆశ కార్యకర్తలు రాణి , కవిత, మరియా, పద్మ తదితరులు పాల్గొన్నారు.


wanted

విలేకరులు కావలెను




మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way


# పీఎంశ్రీలో యోగా దినోత్సవం



**తరిగొప్పుల, మన చౌరాస్తా :** తరిగొప్పుల లోని ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, విద్యార్థులు మానసికంగా శారీరకంగా బలంగా ఉండాలని, వారి చేతిలోనే భవిష్యత్తు భారతం అత్యంత మహోన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. ప్రాచీన భారతీయ సంప్రదాయం ప్రపంచానికి అందించిన అమూల్యమైన బహుమతి యోగ అని, ఇది శారీరక ఆరోగ్యానికే కాకుండా, మానసిక శ్రేయస్సుకూ తోడ్పడుతుందన్నారు. యోగ ద్వారా మొత్తం ప్రపంచాన్ని ఆరోగ్యవంతమైన సమాజంగా నిర్మించాలని తెలిపారు. అలాగే పాఠశాల లైబ్రరీకి విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా దాదాపు 3,000 రూపాయల విలువ గలిగిన కథల మరియు జాతీయ నాయకుల జీవిత చరిత్రల పుస్తకాలను అందించిన జటాధర ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులకు, వివేకానంద పరపతి సంఘం వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్ గాదె ప్రశాంత్, తరిగొప్పుల పంచాయతీ కార్యదర్శి బండి భాగ్యలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భూక్య రంగమ్మ, ఏఎన్ఎం వసంత రాణి, యోగా ట్రైనర్ సిద్ధారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాలెపు విజయ, గాదె జోసెఫ్ బేబి, మహమ్మద్ యూసుఫ్ పాషా, ఆవుల అమర్నాథ్, దొంతుల శ్రీనివాస్, గూడ నాగరాణి, నాగవెల్లి అనిత, తెజావత్ శ్రీనివాస్, పుప్పాల సుమలత, ఎం రవి, పాకాల కుమారస్వామి, గొపగొని సంధ్య, సయ్యద్ ఖాజా నసీరుద్దీన్, కొడ లక్ష్మీనారాయణ, తాటికొండ మహాలక్ష్మి ,కన్నారపు అనూష, శివ గారి కరుణ అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# నా బాడీ నా ఇష్టం : శృతిహాసన్



కమల్ హాసన్ గారాల పట్టి శృతి హాసన్ ఎంత స్ట్రైట్ ఫార్వార్డ్ అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తనకు సంబంధించిన ఏ విషయం అయిన నిర్మొహమాటంగా చెప్పేస్తుంది. మల్టీ టాలెంటెడ్ అయిన శృతి హాసన్ టీనేజ్‌లో ఉన్నప్పడే సింగర్‌గా కెరీర్‌ను మొదలు పెట్టింది. ఆ తర్వాత స్వయంగా ఎన్నో ఆల్బమ్‌లను కూడా రూపొందించింది. ఈ క్రమంలోనే 'హే రామ్' అనే చిత్రంలో చిన్న పాత్రతో నటిగా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ లక్ అనే హిందీ చిత్రంలో  నిపించింది. ఇక, తెలుగులో వచ్చిన 'అనగనగా ఓ ధీరుడు'తో శృతి హీరోయిన్‌గా జర్నీని స్టార్ట్ చేసింది. అయితే పవన్ కళ్యాణ్ సరసన నటించిన గబ్బర్ సింగ్ చిత్రం శృతి హాసన్ ఫేట్‌ని మార్చేసింది అని చెప్పాలి. కుర్ర హీరోలతోనే కాకుండా సీనియర్ హీరోలతో కూడా శృతి హాసన్ సినిమాలు చేస్తుంది. ఆ మధ్య ప్రభాస్‌తో 'సలార్', బాలకృష్ణతో 'వీరసింహారెడ్డి', చిరంజీవితో 'వాల్తేరు వీరయ్య' మూవీలతో హ్యాట్రిక్ హిట్లు కొట్టింది. త్వరలో సలార్2తో సందడి చేయనుంది. అయితే కెరీర్ పరంగా శృతికి పెద్ద సమస్యలేమి లేవు కాని పర్సనల్ లైఫ్‌లోనే డిస్ట్రబెన్స్ ఎక్కువ అవుతుంది. అప్పట్లో విదేశీ గాయకుడు మైకేల్ కోర్సలేతో డేటింగ్ చేసిన ఈ అమ్మడు అతడిని కమల్ హాసన్‌కు పరిచయం కూడా చేసింది. దాంతో శృతి హాసన్, మైకేల్ కోర్సలే పెళ్లి చేసుకుంటారని అంతా అనుకోగా, కొద్ది రోజులకే వీళ్లు బ్రేకప్ చెప్పుకున్నారు.

మైకేల్‌తో విడిపోయిన తర్వాత శృతి హాసన్.. డూడుల్ ఆర్టిస్టు అయిన శాంతను హజారికాతో ప్రేమాయణం కొనసాగించింది. అతడితో ఎంజాయ్ చేసిన ఫొటోలు అన్ని కూడా సోషల్ మీడియాలో షేర్ చేసేది. అతడితో రొమాంటిక్‌గా గడిపింది. కాని ఎందుకో ఏమో శాంతనుకు శృతి హాసన్ బ్రేకప్ చెప్పేసింది. అయితే తాజాగా శృతి హాసన్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేసింది. టీనేజ్ లో ఉన్నప్పడు నా ముక్కు నాకు నచ్చకపోవడంతో 'సర్జరీ' చేయించుకున్నాను అని తెలిపింది. ఇక ముఖం మరింత అందంగా కనిపించేందుకు పిల్లర్స్ కూడా వాడాను. కొంత మంది వీటిని బయటకి చెప్పకోవడానికి ఇష్టపడరు. కానీ నేను అలా కాదు నా నాబాడీ నా ఇష్టమన్నారు శృతిహాసన్.



## ప్రియాంక మోహన్ బిజీ బిజీ..



ప్రియాంక మోహన్.. స్టార్ హీరోలతో వరుసగా సినిమాలు చేస్తోంది ఈ అమ్మడు. పేరుకు మలయాళ నటినే అయినా పక్కింటమ్మాయిలా కనిపిస్తూ తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరవవుతోంది. తన అందం, అభినయంతో టాలీవుడ్ లో క్రమంగా స్టార్ హీరోయిన్ గా ఎదుగుతోంది. కెరీర్ ప్రారంభంలోనే నాని, శర్వానంద్ లాంటి ప్రామిసింగ్ హీరోలతో కలిసి స్ర్కీన్ షేర్ చేసుకుంది. ఈ అందాల తార ఇప్పడు ఏకంగా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సినిమాలో హీరోయిన్ ఛాన్స్ కొట్టేసింది. స్టైలిష్ డైరెక్టర్ సుజిత్ తెరకెక్కిస్తోన్నతెరకెక్కిస్తోన్న ఓజీలో ఈ బ్యూటీనే మెయిన్ హీరోయిన్ గా ఎంపికైంది ప్రియాంక మోహన్. చివరిగా  సరిపోదా శనివారంతో బ్లాక్ బస్టర్ మూవీని ఖాతాలో వేసుకుంది ప్రియాంక అరుళ్ మోహన్. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉండే ఆమె రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. మొన్నటివరకు గ్లామర్ డోస్ కు దూరంగా ఉండే ఈ అమ్మడు ఇప్పడు తన బ్యూటీ ఫుల్ ఫొటోలతో అభిమానులను మెప్పిస్తుంది.  2019లో కన్నడ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది ప్రియాంక మోహన్. అదే సంవత్సరం న్యాచురల్ స్టార్ నాని 'గ్యాంగ్ లీడర్' సినిమాతో తెలుగు సినిమాకు పరిచయమైందీ అందాల తార. ఆతర్వాత శర్వానంద్ తో శ్రీకారం సినిమాలో నటించింది. ఆతర్వాత టాలీవుడ్ లో గ్యాప్ ఇచ్చింది.  తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు అభిమానులను కవ్విస్తున్నాయి. చీరకట్టులో అందాలు ఒలకబోస్తూ క్రేజీ ఫోటోలను పంచుకుంది. ఈ ఫోటోల పై నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. అమ్మడి అందాలను పొగుడుతూ కామెంట్స్ చేస్తున్నారు.



## పెళ్లి తర్వాత మెగా కోడలి మొదటి సినిమా

మెగా కోడలు లావణ్య త్రిపాఠి పెళ్లి తర్వాత కొన్ని రోజులు సినిమాలకు బ్రేక్‌నిచ్చిన విషయం తెలిసిందే. 2023లో వరుణ్ తేజ్‌తో కలిసి వివాహ బంధంలో అడుగుపెట్టిన లావణ్య సుమారు ఏడాదిపాటు సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. అయితే పెళ్లి తర్వాత మెగా కోడలిగా రీ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలిపింది. లావణ్య ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం సతీ లీలావతి(). భీమిలీ కబడ్డీ జట్టు సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న తాతినేని సత్య ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాలపై నాగమోహన్ బాబు. ఎమ్, రాజేష్.టి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు మేకర్స్. ఈ ఫస్ట్ లుక్‌లో లావణ్య కోపంతో అరుస్తున్నట్లు కనిపిస్తుంది. అయితే మూవీ భార్య భర్తలమధ్య ఉన్న అనుబంధం ఆధారంగా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. మలయాళ నటుడు దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీకి మిక్కీ జె. మేయర్ సంగీతం అందిస్తుండగా, సినిమాటోగ్రాఫర్‌గా బినేంద్ర మీనన్, ఎడిటింగ్ బాధ్యతలను సతీష్ సూర్య చేపడుతున్నారు. మరోవైపు లావణ్య- వరుణ్ దంపతులు త్వరలోనే తల్లిదండ్రులం కాబోతున్నట్లు ఇటీవల ప్రకటించారు.